


# సర్కస్

- కోలపల్లి ఈశ్వర్

కంకర్రాళ్ల గుట్ట ప్రక్కనే వుందో గంగరావి చెట్టు- దాని కొమ్మల నుంచి వేళ్లాడుతోంది మకిలి పట్టిన గుడ్డ ఊయలొకటి- అందులోంచి కాళ్లూ, చేతులూ విసిరిసిరి కొడుతూ గుక్క పట్టి ఏడుసోత్తో పసిగుడ్డు. చెట్టు మొదట్లో అమర్చిన ఇటుకల పొయ్యి కణకణ మండుతోంది. దాని మీదున్న ఓ పెద్ద డబ్బా లాంటి పాత్రలో ఏదో పదార్థం గురుగురుమని ఉడుకుతోంది.

పొయ్యికి పదడుగుల దూరంలో కూర్చుని లయబద్ధంగా డోలక్ వాయిస్తున్నాడు. తొమ్మిదీ- పదీ మధ్య వయసున్న ఓ కుర్రాడు- ఆ శబ్దానికి అనుగుణంగా వాడి ముందో ఆరేళ్ళ పిల్ల. పిల్లిమొగ్గలేస్తోంది... మరో ప్రక్క అతి సన్నగా చలాకులా వున్న ఓ యువకుడు గడకర్రను చూపుడు వేలి మీద బేలెన్స్ చేయడంలో నిమగ్నమై వున్నాడు.

అరంగుళం మేర మట్టి దట్టంగా పేరుకున్న చుడీదార్లు ధరించిన మరో ఇద్దరు ఆడ పిల్లలు కంకర్రాళ్ల గుట్టమీద కూర్చుని పేలు చూసుకుంటున్నారు.

పొయ్యిలోకి కంప ఎగదోస్తున్న ఆడమనిషి లేచి ఊయల దగ్గరికి నడిచింది. గుక్క పడుతున్న పసిగుడ్డుని అందుకుని పాలిచ్చి ఊరుకోబెట్టింది. తిరిగి ఊయల్లో వేసి పొయ్యి దగ్గరికి వెళ్లింది.

ఆసరికి పదార్థం ఉడికిపోయిందేమో... మసిగుడ్డతో పాత్రను కిందికి దింపింది.

అంతే...

డోలక్ వాయించడం ఆగిపోయింది. పిల్లిమొగ్గలు వేస్తున్న పిల్ల వెన్నుపూస నిటారుగా నిలబడింది. పేలు చూసుకుంటున్న అమ్మాయిలు రాళ్లగుట్ట మీంచి దిగారు. వేళ్లమీద బేలన్స్ చేయబడుతున్న గడకర్ర నేల మీద పడుకుండిపోయింది.

నిముషాల్లో చేతుల్లో సత్తు పళ్లాలతో పొయ్యి ముందు వలయంలా కూర్చున్నారు.

అటు అన్నమూ- ఇటు గంజీ కాని అర బియ్యపు జావని పళ్లాల్లో పోసి చెట్టు మొదట్లో దాచి వుంచిన వూరు బిండిని నంజుకోడానికి పెట్టింది.

ఒక జీవితకాలమంతా నిరాహారంగా గడిపిన తర్వాత... ఆరోజే తింటున్న వాళ్లలా ముఖం వాచిపోయినట్టుగా జుర్రుకుంటున్నారు వాళ్లు పళ్లాల్లోని జావని-

సరిగ్గా అప్పుడే వచ్చాడు కిట్టూ బయట్నించి- "మోతీ ఇట్రాయే." చిన్న పిల్లకు మరి కాస్త జావవడ్డిస్తున్న ఆడమనిషిని పిలిచాడు.

గబగబ వెళ్లింది మోతీ అరచేతులు చీరకేసి రుద్దుకుంటూ-

"నిన్న ఆటకి అడ్డమాన్సు ఇచ్చిన సారు... తోవల్లో అగపడి ఆటొద్దన్నెడు...."

అంతవరకూ మోతీ కడుపులో పొగలా రాజుకుంటున్న ఆకలి... ఇందాకామె నీళ్లు చల్లి ఆర్పిన కంపమంటలా చప్పున చల్లారిపోయింది.

"అదేం? పిల్లకాయిలు పొద్దుట్నించీ పేక్టీసు పొద్దుట్నించీ పేక్టీసు జేస్తుండరు ఆశతోని- వోరం దినాల్నుండి కూడ్నేకపోయినా- ఒంట్లోకి సత్తువ దెచ్చుకోని అబ్బేసం జేస్తాండ్రు..."

కళ్లలో నీళ్లు చిప్పిల్లుతుండగా అంది- కిట్టూ మాట్లాడకుండా నిలబడ్డచోట్నే చతికిలబడ్డాడు. ఊయల్లో పిల్ల మళ్లీకెవ్వుమంటే- మోతీ హడావుడిగా అటెళ్లింది-

కిట్టూ ఆలోచిస్తున్నాడు- ఇందొకదార్లో ఎదురుపడిన ఆ స్కూలు మాస్టారన్న మాట అతని చెవుల్లో గింగుర్లాడుతోంది.

"రేయ్ కిట్టూ... నిన్న హెడ్మాస్టర్‌గారు లేరు... నీ పరిస్థితికి జాలిపడి ఒప్పేసుకున్నానా... ఆయనొచ్చి- నా మీద మండి పడ్డాడివాళ... ఎన్నిసార్లు చూస్తారయ్యా- ఆ వెధవ సర్కస్ మన పిల్లలు? ఇప్పటికి మూడేళ్ల బట్టీ--- ఆడుతున్నాడు వాడిక్కడ. ఇంక చాలు-" అంటూ వాయించేశాడు రా- ఆయనన్నదీ నిజమేననుకో- పిల్లలు కూడా "రేపు సర్కస్ రా... తలో రూపాయి పట్రాండని క్లాస్‌ల్లో చెపితే... ఏం సర్కస్ సార్- బోర్- మాకొద్దు- అనేశారు- నిన్న అడ్వాన్స్‌గా నేనిచ్చిన అయిదు రూపాయలు అట్టి పెట్టుకో... ...

కిట్టూ కాళ్లకింద భూమి కదిలిపోయింది...

ప్రస్తుతం... వీధుల్లో సర్కస్ చేస్తే చూసే జనం, కరువయ్యారు- అందుకే... చిన్నా చితకా స్కూళ్ల మీద పడ్డాడుతను- స్కూల్ మేనేజ్‌మెంట్‌ని బ్రతిమాలి షోకి పర్మిషన్ తెచ్చుకోవటం- పిల్లలిచ్చిన పావలా అర్ధా పోగేసుకుని రోజులు గడవటం చేస్తున్నాడు- ఆడిన స్కూళ్లలో ఇక అవకాశాలివ్వటం లేదు. పెద్దపెద్ద కాన్వెంట్లయితే అసలు తనని గేట్లోకే రానివ్వరు. అక్కడంతా గొప్ప గొప్పోళ్ల పిల్లలు- వీధి స్కూల్లో చూడరు- వాళ్లకి చూడాలని వున్నా మేనేజ్‌మెంట్- అతనిలాంటి వారిని అలౌచెయ్యదు- ఒకరోజు తింటే వారం పస్తులుండాల్సిన పరిస్థితి- ఈ స్కూలు హెడ్మాస్టరు మాత్రం కిట్టూ కాళ్లావేళ్లా పడుతుంటే వరుసగా మూడుసార్లు అవకాశం ఇచ్చాడు. ఇక పిల్లలు కూడా విసుక్కునే స్థాయికొచ్చేసరికి ఇప్పుడు తన్నూ విసుక్కుని వద్దన్నాడు. కానీ- ఈ అవకాశం పోతే- ... వారం పది రోజుల్నుండీ మంచినీళ్లతో కాలక్షేపం చేస్తున్న తన కుటుంబాన్ని... ఇక కన్నీళ్లు తాగిచావమని చెప్పాల్సిందే-

అందుకే... ఆ దృశ్యాన్ని వూహించుకుని, ఒత్తుబోయిన అతని గుండె గొంతులో కొట్లాడుతుండగా కళ్లనీళ్లపర్యంతమవుతూ అడిగాడు... "సారూ దరమపెబువులు... తమరే... ఎట్టగైనా పెదసారుకి జెప్పి అప్ అనిపిచ్చాల..."

చేతులు జోడించి అడుగుతున్న కిట్టూ వంక జాలిగా చూసి చెప్పాడు. "నేనేం చెయ్యన్రా? ఆయన ససేమిరా అంటున్నాడు.. ఇదో, ఇంకో- పధుంచు..."

కిట్టూ చెంపల మీదకు కారిన కన్నీళ్లను చొక్కాతో తుడుచుకుంటూ చెప్పాడు. "ఒద్దు సారూ! ఆట సూపే సొమ్ము దీసుకుంటం... అడుక్కు తినే ఆశారం మాకు నేదు..."

జావ తాగడం ముగించి రెట్టించిన ఉత్సాహంతో మళ్లీ ప్రాక్టీస్ చేస్తున్నారందరూ...

మోతీ వచ్చి కిట్టూ ఎదురుగా కూర్చుంది. కిట్టూ నిస్సహాయంగా ఆమె కళ్లలోకి చూశాడు.

"మల్ల ఓ పాలెల్లి బెతిమాల్రాదూ?"

మోతీ మాటలు విని మౌనంగా లేచి నిలబడ్డాడు.

"కూసింత జోవ దాగిపో..."

"ఒద్దు..."

అతను పదిహేను నిముషాలపాటు నడిచి స్కూలు చేరుకున్నాడు- గేటు బయట నుంచే చేతులు కట్టుకుని ఒదిగి ఒదిగి నడుస్తూ హెడ్మాస్టరు రూమ్ముందు నిలబడ్డాడు.

ప్యూను కిట్టూని చూసి పలకరింపుగా నవ్వాడు-

ఓ అరగంట తర్వాత హెడ్మాస్టరతన్నిలోనికి పిలిపించాడు-. కిట్టూ రెండు చేతులెత్తి దండం పెట్టి ఏదో అనబోతుంటే అడ్డుకుంటూ అన్నాడు హెడ్మాస్టరు-

"చూడు కిట్టూ- పిల్లలిపుడు. పెద్ద పెద్ద సర్కసులు చూడ్డానికే ఇష్టపడుతున్నారు... ఏనుగులూ- సింహాలూ... పులులూ- గుండెలు జలదరించే ఫీట్లూ-- ఎన్ని ఆకర్షణలో అక్కడ. ఇక నీ వీధి సర్కస్ ఎవరు చూస్తారు చెప్పు? అప్పటికీ నీకు మూడుసార్లు అవకాశమిచ్చా... ఇక నా వల్ల కాదు... పిల్లలిష్టపడని దానికి డబ్బులు తెమ్మని మేం వేధించలేం..."

కిట్టూ నోరు తెరచి మాట్లాడబోతుంటే మళ్లీ ఆపేస్తూ అన్నాడాయన. "ఒరేయ్ నీ మీద జాలితో ఇన్నిసార్లు నీ షోకి అనుమతించాను గాని... ఏముంది దాన్లో చెప్పు? తీగ మీద నడవటం... గడకర్ర బేలెన్స్ చెయ్యడం... గుండెల మీద బండ పెట్టుకుని సుత్తితో పగలగొట్టించుకోవడం. నాలుగు పిల్లి మొక్కలెయ్యడం... మహా అయితే... నీ పెంపుడు కోతిని చట్రంలోంచి అటు ఇటూ దూరమనడం తప్ప- ఏముందందులో... నాకిప్పుడు నలభై రెండేళ్లు... నా చిన్నతనం నుంచీ చూస్తున్నా... ఏమైనా కొత్తదనం వుందా- మీ వీధి సర్కస్‌లో... అందుకేరా దానికి ఆదరణ తగ్గిపోయింది... ఏదైనా కొత్త ఫీటు నేర్చుకున్నపుడు రా పో... అప్పుడు ఆలోచిస్తా..."

కిట్టూ రెండు నిముషాలపాటు మాటా పలుకూ లేనట్టు నిలబడిపోయాడు.

"ఏంట్రా- చెప్తుంటే నీక్కాదూ... వెళ్లెళ్లు..."

కిట్టూ స్కూలు బయటకొచ్చేశాడు గానీ- స్కూలు వదిలి వెళ్లిపోలేదు. కాంపౌండు వాల్‌నానుకుని అలాగే కూర్చుండిపోయాడు.

"కొత్త ఫీటు... కొత్త ఫీటు..." అతని మనసు చాలా వేగంగా ఆలోచిస్తోంది...

ఆలోచించి... ఆలోచించి... అతని మెదడు అలసిపోయింది... గుండెల్లో నొప్పిగా అనిపించింది-

నాలుగ్గంటి... లాంగ్ బెల్ కొట్టేశారు... పిల్లలందరూ వెళ్లిపోయారు. అయినా కిట్టూ అక్కడే వున్నాడు... ఇంకా ఆలోచిస్తూనే వున్నాడు. నాలుగున్నర ప్రాంతంలో హెడ్మాస్టరూ, టీచర్లూ బయటకొచ్చారు. ప్యూను స్కూలు గేటు మూసి తాళం వేసేశాడు.

"అయ్యో... పెద్దసారు... ఎలిపోతన్నాడు... కొత్త ఫీటు... కొత్త ఫీటు..."

మెరుపులా మెరిసిందో ఆలోచన కిట్టూ బుర్రలో ఇక ఆగలేదతను. స్ప్రింగులా లేచి హెడ్మాస్టర్ దారికడ్డం నిలబడ్డాడు... హెడ్మాస్టరుగారితో పిచ్చాపాటీ చెబుతూ నడుస్తున్న టీచర్స్ కూడా ఆగిపోయారు కిట్టూ కేసి ప్రశ్నార్థకంగా చూస్తూ-

కిట్టూ కళ్లు ఎనలేని ఆత్మవిశ్వాసంతో మెరుస్తున్నాయ్... "సారూ! కొత్త ఫీటు... జేస్తా... ఈపాలి ఇంత మటుక్కీ... మన దేశింలోపల అసలీ పెపంచకంలోనే... ఎవురూ... సెయ్యని కొత్త ఫీటు... అది జూసింద్రంటే... తమరట్నీ జోబిలోంచీ వంద నోటు తీసి "బళిరా... కిట్టూ" అని నా దోసిట్లో ఏస్తరు...

హెడ్మాస్టర్ టీచర్స్‌కేసి నవ్వుతూ చూశాడు. అది కాదురా కిట్టూ... ఈసారికి పోనీ...

హెడ్మాస్టర్ కాళ్ల మీద పడిపోయాడు కిట్టూ.

"ఒద్దనబోకండి సారూ... గుండె నొప్పి బుట్టిందాకా ఆలోచిచ్చి ఆలోచిచ్చి... కొత్త ఫీటు కనుక్కున్నె... ఆట ముంగల గూడా- తమరు సొమ్ములు వసూలు జెయ్యొద్దు... సూసినంక నచ్చి తేనే... పిల్లకాయిలకాడ అడుగుండ్రి..."

"పోనీండి సార్... ఒప్పుకోండి. సర్కస్ మాట అలా పెడితే... మన పిల్లలు ఒకరికి సాయపడ్డట్టవుతుంది. ఏదో కొత్త ఫీటు అంటున్నాడుగా... చూద్దాం... ఎలా వుంటుందో... అంతకుముందు కిట్టూ ఆటకు ఒప్పుకున్న టీచర్ రెకమండ్ చేశాడు.

"సరే పోరా... రేపు మధ్యాహ్నం మూడు తరవాత వచ్చెయ్. స్కూల్ గ్రౌండ్‌లోకి..."

కిట్టూ లేచి నిలబడి మరోసారి చేతులు జోడించాడు-

లేత ఎండలో రాలుతున్న వర్షపు చినుకులు మెరిసిపోతున్నట్టూ... అతని కనుకొలుకుల్లోంచి రాలిపడుతున్న అశ్రుబిందువులు తళతళమంటున్నాయ్... ముఖంలో గుప్పుమంటున్న సంతోషపు వెలుగుతో.



నాలుగు పిల్లి మొక్కలెయ్యడం... మహా అయితే... నీ పెంపుడు కోతిని చట్రంలోంచి అటు ఇటూ దూరమనడం తప్ప- ఏముందందులో... నాకిప్పుడు నలభై రెండేళ్లు... నా చిన్నతనం నుంచీ చూస్తున్నా... ఏమైనా కొత్తదనం వుందా- మీ వీధి సర్కస్‌లో... అందుకేరా దానికి ఆదరణ తగ్గిపోయింది... ఏదైనా కొత్త ఫీటు నేర్చుకున్నపుడు రా పో... అప్పుడు ఆలోచిస్తా...

* * *

"అమ్మలారా!" వలయాకారంలో కూర్చుని వున్న పిల్లలకవతల కుర్చీలో సుఖాశీనులైన టీచర్స్‌ని వుద్దేశించి అంటున్నాడు కిట్టూ-

డప్పు దగ్గర కూర్చుని వున్న మోతీ అతని మాటలకనుగుణంగా దాన్ని వాయిస్తోంది- చంటి బిడ్డను వీపుకు కట్టుకుని వుందామె-

"అయ్యలారా! సిట్టి సిట్టి బాబుల్లారా... సిన్నారి పాపల్లారా..."

కిట్టూ ఆపి ఎఫెక్ట్‌కోసం అందరివంకా కలయజూసి మళ్లీ అందుకున్నాడు... "కూటికోసరం కోటి యిద్దెలన్నారు... ఉప్పుడీ సిన్న పిల్ల... పొట్ట నింపుకోడానికి ... ఒక యిద్దె పెదర్శిస్తది..."

కిట్టూ తన ఆరేళ్ల కూతుర్ని గ్రౌండ్ మధ్యలో నిలబెట్టాడు... ఆ పిల్ల ఒంటి మీద నిక్కరు తప్ప మరేం లేదు- ఆ పిల్ల కుడి చేతిని బట్టనుండి నీళ్లు పిండుతున్నట్టుగా తిప్పి వెనక్కి విరిచాడు-

ఆ పిల్ల బాధతో అరవటం వినకుండా వుండటానికేమో మోతీ డప్పు మోతను విపరీతంగా పెంచింది.

"సూడండి బాబులూ- పిల్ల చెయ్యి ఇనపకమ్మిలా ఒంచేసి ఎనక్కి ఇరిచేస్తన్నా..." కిట్టూ ఆ పిల్ల రెండో చేతిని వెనక్కి మడిచాడు.

"పొట్టకోసరం బాబులూ..." మోతీ అరిచి మళ్లీ డప్పు కొట్టింది.

"తలకాయి, బాబూ... బొంగరంలా వంచేస్తన్నా... పిల్ల కిక్కురుమన్లేదు బాబూ..." ఆ పిల్ల మెడను చటుక్కున వెనక్కి విరగదీసి... చేతులకి ఆనేలా వంచాడు.

పొట్టకోసరం బాబులూ... "మోతీ డప్పు కొడుతూ అరిచింది."

నిజంగానే ఆ పిల్ల ఏకీలుకాకీలు విరిచేసినట్టు మనిషి ఎటు పడితే అటు వంచుతున్నా కిక్కురు మనకుండా వుండిపోయింది... బాధను పళ్ల బిగువున భరిస్తున్న ఆ పిల్ల కళ్లలోంచి నిశ్శబ్దంగా నీళ్లు కారడం జనానికేసి చూస్తూ ఆట గొప్పతనాన్ని వర్ణిస్తున్న కిట్టూ కళ్లకు కనిపించడం లేదు గాని... అతని మనసును మాత్రం ఆ పిల్ల కన్నీళ్లు వెచ్చగా తడుపుతున్నాయ్.

అదయ్యాక... కోతిని చట్రం లోంచి అటూ ఇటూ దూకించాడు. అదోసారి దూకనని మొరాయిస్తే... "ఈని పెండ్లాం పురుడికి పుట్టింటికి బోయింది బాబూ... అందికనే పరాగ్గా వుండాడు మారాజు... " అని జోకేసి నవ్వించాడందర్నీ.

తరవాత- మోతీ చేతులు బాగా చాచి తీగె మీదనడక మొదలెట్టింది- ఈ కొస నుంచి ఆ కొసకు నడిచి గర్వంగా చూసింది.

పిల్లలు రణగొణ ధ్వనిగా ఏదో మాట్లాడుకుంటున్నారు- వాళ్ల ముఖాల్లో విసుగు స్పష్టంగా కనబడుతోంది.

హెడ్మాస్టరు చెవి దగ్గరకు వంగి ఓ టీచరేదో అన్నారు. హెడ్మాస్టర్ కిట్టూకేసి రమ్మన్నట్టు చేయి వూపాడు-

కిట్టూ పరుగెత్తుతున్నట్టుగా వెళ్లి వినయంగా నిలబడ్డాడు.

"ఏదో కొత్త ఫీటన్నావ్ కదాని... జాలిపడి అరేంజ్ చేస్తే... ఏంట్రా- ఇది కిట్టూ?"

"వుండాది సారూ... ఆకర్న సూపెడతా అది-"

"నీ తలకాయ... ఈ చెత్తంతా ఆపి అది చెయ్యరా బాబూ- పిల్లలక్కూడా విసుగొచ్చేసింది..."

"అట్నే సారూ... "కిట్టూ వుత్సాహంగా తల వూపాడు. మోతీని దిగమన్నట్టు సైగ చేశాడు. ఆమె గుంజ మీంచి దిగి, ఏమిటన్నట్టు చూసింది- కిట్టూ ఆమెతో ఏదో చెప్పాడు- ఆమె వెళ్లి డప్పు దగ్గర కూర్చుంది.


"అమ్మలారా... అయ్యలారా... సిట్టి పొట్టి బాబుల్లారా... సిన్నారి పాపల్లారా..." కిట్టూ అందరి వంకా ఓసారి కలియజూస్తూ అన్నాడు.

మోతీ డప్పు మీద ఒక్కసారి గట్టిగా కొట్టింది-

కిట్టూ- తన కడుపు అరచేత్తో ఓసారి గట్టిగా కొట్టుకుని చెప్పాడు- "పూల్లేలినా...పుజ్జోగాల్జేసినా- సాముగరిడీల్జేసినా... కనికట్టు ఇద్దెలు పెదర్శించినా- అన్నీ గూడా..." అతనాపాడు మోతీకేసి చూస్తూ-

"పొట్టకోసరమే బాబూ..." మోతీ అరిచి డప్పు కొట్టింది.

(మిగతా 12వ పేజీలో)





వి'చిత్రం

ఫోటోలో వెనకాల కనిపిస్తున్న మనిషి ముఖాలు నిజానికి ఇళ్ళే!

| | |
|---|---|
| A26 | C24 |
| G20 | ? |

చెప్పుకోండి చూద్దాం



మన దేశంలో సస్య విప్లవ పితగా పేరొందిన ఈ శాస్త్రవేత్త ఎవరో కనుక్కోండి చూద్దాం.

'పద'నిసలు

ఈ పదాన్ని

కొంచెం

ఈ కింది భాషలలో ఏమంటారు.

ఇంగ్లీషు,
హిందీ,
తమిళం,
కన్నడ,
మలయాళం


| | | | |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 5 |
| | 4 | | |
| | | 6 | |
| | | | |

అడ్డం

1.ఇప్పుడు మీ చేతుల్లో ఉన్నదే
4.మొదలు నరికేస్తే శరీరమే
6.ముముక్షువులో ప్రథమార్థం

నిలువు

2. అడ్డం 1లో సగం తిరగబడింది
3.దయ్యానికి తోడుగా ఉండేది
5.ఈ పప్పుతో గారెలు వండుకుందామా?




## గత సంచికలో సమస్యలకు సమాధానాలు

1. పూరించండి:

గానము;గాయము;గార్ధభం; గారెలు; గాబరా

2 చెప్పుకోండి చూద్దాం:

ఫొటోలోని మేధావి శ్రీనివాస రామానుజం

3.పదనిసలు:

తెలుగు: రండి; ఇంగ్లీషు: కమిన్; హిందీ: ఆయియే; తమిళం: వాంగా; కన్నడ:బా; మలయాళం: వరు